ఎంఈడీ పరీక్షా
తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24, 26 తేదీల్లో జరుగనున్న ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెల 1, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇతర వివరాలకు www. osmania. ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

రీవాల్యుయేషన్‌కు
దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్, బీపీఈడీ, డీపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, వచ్చే నెల 1లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 3లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.in లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పరామర్శ

మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను బుధవారం పలువురు నాయకులు పరామర్శించారు. ఇటీవల తన సోదరుడు మోండామార్కెట్ వర్తకుల సంఘం అధ్యక్షుడు తలసాని శంకర్‌యాదవ్ మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ముఠా జయసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావులు తదితరులు వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఈకార్యక్రమంలో భాగంగా బొల్లారం కార్పొరేటర్ జితేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.– బేగంపేట్ జూన్ 19:

శ్మశాన వాటికల్లో.. మౌలిక వసతుల కల్పనకు కృషి

శ్మశాన వాటికలో షెడ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీ గణేశ్

మారేడ్‌పల్లి హిందూ శ్మశాన వాటికలో షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

మారేడ్‌పల్లి, జూన్ 19: మారేడ్‌పల్లిలోని హిందూ శ్మశాన వాటికలో స్వర్గీయ గుండెల్లి రాజయ్య గారి జ్ఞాపకార్థం కోసం వారి కుమారులు నిర్మించిన షెడ్‌ను బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రారంభించారు. అనంతరం శ్మశాన వాటికలో ఎ మ్మెల్యే మొక్కలను నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....హిందూ శ్మశాన వాటికల అభివృద్ధి కోసం దాతలు ముందుకొచ్చి తమ వంతు సహాయ, సహకారాలు అందించడం ఎంతో సంతోషకరమన్నారు. మారేడ్‌పల్లి హిందూ శ్మశాన వాటిక మరింత అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ శ్మశాన వాటిక ఇన్‌చార్జి సదానందం, అధ్యక్షులు వెంకట స్వామి, ఉపాధ్యక్షులు చిట్టిబాబు, భీమ్ రావు, కాంగ్రెస్ నాయకులు సంకి రవీందర్, సి. బద్రినాథ్ యాదవ్, ఉమా శంకర్, సి. సంతోష్ యాదవ్, హంసరాజు హిందూ శ్మశాన వాటిక సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కృషి

మాణికేశ్వరీనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్‌లో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి బుధశారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె కాలి నడకన బస్తీలో కలియదిరుగుతూ పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూ పారు. బస్తీవాసుల సమస్యలు అడిగి తెలుసుకుంటూ, విద్యుత్, మంచినీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలతో సంబంధం లేకుండా బస్తీ సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్, ఈఈ ఆశలత, డీఈ సువర్ణ, ఆర్ యూబీ ప్రాజెక్టు అధికారి రేణు క, ఎంటమాలజిస్ట్ ఎస్ఈ దుర్గాప్రసాద్, ఏఎంవోహెచ్ రజినీకాంత్, ఏఈ వెంకటేశ్, జలమండలి డీజీఎం సరిత, కృష్ణప్రసాద్, టీజీఎస్‌పీడీసీఎల్ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

హైస్కూల్ భవన నిర్మాణ పనులు పరిశీలన

భోలక్‌పూర్‌లో హైస్కూల్ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమలత

బన్సీలాల్‌పేట్, జూన్ 19 : భోలక్‌పూర్‌లోని మేకల మండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న నూతన హైస్కూ ల్ భవనం పనులను బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత పరిశీలించారు. ఇప్పటివరకు మొదటి, రెండో అంతస్తు శ్లాబు వరకు పూర్తి అయ్యిందన్నారు. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ పరిసర ప్రాంత ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధతో రెండు కోట్ల వ్యయంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేయించారని ఆమె అన్నారు. వీలైనంత త్వరగా హైస్కూల్ భవన నిర్మాణ పనులు పూర్తి అయితే ఇక్కడే ఉన్నత పాఠశాల తరగతులను ప్రారంభించేందుకు వీలుపడుతుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, ఎన్.ప్రేమ్‌కుమార్, కమల్‌కుమార్, ఉపాధ్యాయులు లూర్డు మేరి, పరశురామ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

ఎన్నికైన తెలంగాణ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: తెలంగాణ రాష్ట్ర ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో 2024 – 28 వ్యవధికి గాను ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డి. దీపక్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా అయేషా ఈరం, కోశాధికారిగా మజీద్, ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ ఖాజా పాషా, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, సంయుక్త కార్యదర్శిగా కవితా సూరపనేని, సభ్యులుగా మొహమ్మద్ తౌహిర్ అలీ, రాజ్ రెడ్డి, సలీం, జితేందర్‌కుమార్, మహమ్మద్ మజరుద్దీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దీపక్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐస్ స్కేటింగ్ క్రీడను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచ సికిల్ సెల్ అనీమియాపై అవగాహన

ప్రపంచ సికిల్ సెల్ అనీమియా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

బొల్లారం,జూన్ 19:కంటోన్మెంట్ ఒకటో వార్డు పరిధిలోని బాపూజీ నగర్ ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో బుధవారం ప్రపంచ సికిల్ సెల్ అనీమియా నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యకమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై మాట్లాడుతూ..2047 నాటికి సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు కట్టుబడి ఉంటుందన్నారు.ఆరోగ్య ఉప,ప్రాథమిక కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాగోత్ లాలూ, మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్,స్పోర్ట్స్ అధికారి జ్యోతి,సృజన,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోనాల నిర్వహణకు ప్రభుత్వం సహకరించాలి

బన్సీలాల్‌పేట్ : లష్కర్ బోనాల ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, దక్కన్ మానవ సేవా సమితి సభ్యుడు కే.వీ.కమల్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక గడచిన పదేండ్లుగా హైదరాబాద్ నగరంలో బోనాల ఉత్సవాలను మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయన్నారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో పదేండ్ల పాటు తెలంగాణ రాష్ట్రం సస్య శ్యామలంగా ఉన్నదని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని తెలిపారు. మహంకాళి ఆలయ పరిసరాలను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అద్భుతంగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆయన పర్యవేక్షణలో రెండు రోజుల బోనాల జాతర వైభవంగా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే బోనాల పండుగకు జంట నగరాలలోని దేవాలయాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు.

కంటోన్మెంట్ రెండో వార్డు ఇందిరమ్మ నగర్ చౌరస్తాలో రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

రాహుల్‌గాంధీ పుట్టినరోజు సందర్భంగా..

ఉస్మానియా యూనివర్సిటీ/సికింద్రాబాద్/సికింద్రాబాద్/బొల్లారం, జూన్ 19: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీ, తార్నాక డివిజన్లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్ కమాన్ సమీపంలో నిర్వహించిన వేడుకకు ముఖ్య అతిథిగా నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

- ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.
- సీతాఫల్‌మండి చౌరస్తాలో కొండల్ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్,అభిషేక్,రవిశంకర్ పాల్గొన్నారు.
- నగర యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల్లోని చిన్నారులు రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
- **అమర్‌పేట్‌లో....**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అమర్‌పేట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బేగంపేట్ డివిజన్ నగర కాంగ్రెస్ నాయకులు విశాల్ సుదం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కోట నీలిమా ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

- కంటోన్మెంట్ రెండో వార్డు ఇందిరమ్మ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యాంసన్ రాజ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీ గణేశ్ హాజరై కేకు కట్ చేశారు.

రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఓయూ ఆర్ట్స్ ఆవరణలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థి నాయకులు

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో
వార్షికోత్సవాలు

మారేడ్‌పల్లి, జూన్ 19: మోండా కుమ్మరిగూడలోని రాజరాజేశ్వర దేవి అమ్మవారి వార్షికోత్సవాలను ఈ నెల 23 నుంచి 25 వరకు నిర్వహించనున్నట్లు ఈఓ చంద్రశేఖర్ తెలిపారు.

- 23న ఉదయం 8 గంటలకు క్షీరాభిషేకం, విఘ్నేశ్వర పూజ, దీక్షాధారణ, కలశస్థాపన తదితర పూజలు, మధ్యాహ్నం 12 గంటలకు అగ్ని ప్రతిష్ట, 3 గంటలకు గణపతి నవగ్రహ సహిత అవాహిత దేవత హో మాలు, సాయం త్రం ప్రదోశకాల పూ జలు, నీరాజనం, మంత్ర పుష్ప ము, తీర్థప్రసాదాలు ఉంటాయని తెలిపారు.
- 24న ఉదయం 10 గంటలకు అక్షపుష్పార్చన, మధ్యాహ్నం 3 గంటలకు 25వ చండీహోమం ఉంటుందన్నారు.
- 25న పుష్ప గిరి పీఠాధిపతి శంకర భారతి ఆశీస్సులతో మహాపూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రాత్రి 8 గంటలకు సెకండ్‌బజార్ శ్రీరామ భక్త సమాజం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు ఉంటాయని తెలి పారు.
- 23 నుంచి 25వరకు ప్రతిరోజూ కోటి కుంకుమార్చన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభి వృద్ధి కమిటీ సభ్యులు కొత్త వీరలక్ష్మి , ఎస్ఎస్ కుమారి, గున్నాల ప్రభావతి, లలితా పారాయణ సత్సంగ్ సభ్యులు పాల్గొన్నారు.

21న యోగా డే

రామంతాపూర్,జూన్19:ప్రపంచ యోగా దినో త్సవం సందర్భంగా ఈనెల 21 రామంతాపూర్ నెహ్రూనగర్ లో యో గా డేను నిర్వహిస్తామని యోగాచార్య బొడ్డు రవీందర్ తెలిపారు.బుధవారం నెహ్రూనగర్ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి హాజరవు తారన్నారు. యోగాభిమానులు హాజరుకా వాలన్నారు.

ప్రభుత్వ దవాఖాన, ఐటీఐని ఏర్పాటు చేయాలి

డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ ప్రతినిధులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్‌లో ప్రభుత్వ ఆసుపత్రి, ఐటీఐ కళాశాలను వెంటనే నిర్మించాలని శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ అధ్యక్షుడు గండికోట కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ.. అధికంగా పేద ప్రజలుండే బస్తీలో వంద పడకల ప్రభుత్వాసుపత్రిని నిర్మించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ప్రస్తుత జనాభాకనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. దోమల బెడద ఎక్కువగా ఉందని, దానిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన వృద్ధులకు పెన్షన్లు రావడం లేదని, విద్యుత్ స్తంభాలను మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు శ్రీనివాస్, కిరణ్, దుర్గేశ్, యాదయ్య, కుమార్, గిరి, శివ, నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త కుప్పలు..వ్యాధులకు నిలయాలు: మహానగరంలో ఎక్కడ చూసినా రోడ్ల పక్కన్న చెత్త దర్శనమిస్తున్నది. వచ్చేది వానకాలం ..వ్యాధులకు నిలయాలుగా మారుతాయి చెత్త కుప్పలు. బుధవారం బన్సీలాల్‌పేటలో రోడ్డు పక్కన్న కనిపిస్తున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని పాదచారులు, వాహనదారులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జూన్ 19: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్ కౌకుర్, భరత్‌నగర్‌లలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు స్థానిక నాయకుల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. కౌకుర్ బస్టాండు నుంచి భరత్‌నగర్ వరకు మెయిన్ రోడ్డును బీటీ రోడ్డు వేయిస్తామన్నారు. తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని, నీటి సరఫరాను మెరుగుపరచాలని అధికారును ఆదేశిస్తామన్నారు. రెండు దశాబ్దల కిందట నిర్మించిన రాజీవ్ గృహకల్ప భవనాలను నీటి సరఫరా కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కాలనీలు, బస్తీలలో అధికారులతో సర్వే చేయించి అవసరమైన కాలనీలు, బస్తీలలో అభివృద్ధిపనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తరుపతిరావు, సత్యనారాయణ, సందీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ..

నేరేడ్‌మెట్: నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేవిధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ ఆధ్వర్యంలో జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కేక్‌ను కట్ చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాముయాదవ్ ఉన్నారు.

బోనాల నిధులకు
దరఖాస్తుల స్వీకరణ

దరఖాస్తును స్వీకరిస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ సునీత

సికింద్రాబాద్,జూన్19 : మెట్టుగూడ డివిజన్ పరిధిలో వివిధ అమ్మ వారి దేవాలయాలలో జరిగే బోనాల పండుగ నిధుల మంజురుకు దరఖాస్తులను డివిజన్‌లోని తమ కార్యాలయంలో స్వీకరిస్తున్నామని మెట్టుగూడ కార్పొరేటర్ సునీత అన్నారు. ప్రతి సంవత్సరం బోనాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి దేవాలయాలకు అలంకరణ, ఇతరత్ర అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేసే సంప్రదాయాన్ని పాటిస్తోంది అని చెప్పారు.

హుండీ ఆదాయం
లెక్కింపు

అమీర్‌పేట్, జూన్ 19: బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం హుండీల లెక్కింపు జరిగింది. మార్చి 30 నుంచి ఈ నెల 19 వరకు మొత్తం 81 రోజులకు జరిగిన సాధారణ, అన్నదాన హుండీల ద్వారా రూ. 92.29 లక్షల ఆదాయం సమకూరింది. ఇందులో యూఎస్ డాలర్లు 58, సింగపూర్ డాలర్లు 21, యూఏఈ దిర్హామ్‌లు 20, సౌదీ రియల్ 1 ఈ వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ లెక్కింపును దేవాలయ ఈవో అంజనీదేవి, చైర్మన్ సాయిబాబాగౌడ్, దేవాదాయ ఇన్స్పెక్టర్ పి.శ్రీదేవిలు పర్యవేక్షించారు.

కార్మికుల సమస్యల
పరిష్కారానికి కృషి

ఉప్పల్, జూన్ 19: ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయ ప్రాంతంలో డంపింగ్ యార్డు డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేడ్చల్ జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కార్మికుల పక్షాన పోరాటం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే.వెంకన్న, నాయకులు వెంకటేశ్వర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.